నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
4 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

HELPING U TO HELP OTHERS
CHINTALAPUDI CHARITABLE TRUST

PALNADU
HOSPITALS

happy Birthday

ప్రజలకు మంచి చేయాలని,
పేదోడి కష్టానికి నిరంతరం
తోడుండి గురజాల నియోజకవర్గ
ప్రజా సంక్షేమమే
పరమావధిగా
ముందుకు సాగుతూ
చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్
ద్వారా వేలాది మందికి
సాయం అందిస్తున్న
శ్రీ చింతలపూడి శ్రీనివాసరావు గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలతో...,





చింతలపూడి యువసేన
గురజాల నియోజకవర్గం

## కొత్త రామకృష్ణ దంపతులకు ఘన సత్కారం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ నందు శనివారం వైద్యులు, సిబ్బంది కలిసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా వైద్యాధికారి బివి రంగారావు విచ్చేశారు. తొలుత కొత్త రామకృష్ణ చేసిన సేవలు గురించి డాక్టర్లు, స్టాఫ్ సభముఖంగా తెలియజేశారు. ఆ తర్వాత రామకృష్ణ దంపతులు ను పూలదండలతో ఘనంగా సన్మానించి, సన్మాన పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... హాస్పిటల్ కి ఎంతో మంచి పేరు తీసుకువచ్చిన కొత్త రామకృష్ణ చేసిన సేవ అమోఘమని తెలియజేశారు. పల్నాడు జిల్లా వైద్యాధికారి బి.వి. రంగారావు మాట్లాడుతూ.. జిల్లాలోని సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ నెంబర్ వన్ స్థానంలో ఉందని, దానికి ముఖ్య కారణం రామకృష్ణ అని తెలియజేశారు. సన్మాన గ్రహీత కొత్త రామకృష్ణ మాట్లాడుతూ...ఈ అభినందన సభ తో మా బాధ్యత పెంచినట్టు అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వివిధ విభాగంలో పనిచేసే స్టాఫ్ పాల్గొన్నారు.

## దళిత బహుజన రిసోర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగాటార్పాలిన్ పట్టాలు పంపిణీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, గొళ్ళపాడు గ్రామం, ఎస్టి యానాది కాలనీలో 20 కుటుంబాలకు, సత్తెనపల్లి 16వ వార్డు చెంచు కాలనీ, బుడగ జంగాల కాలనీలో 14 కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నుంచి ఉచితంగా పంపిణీ చేశారు. డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ మేడే వెంకటరమణ మాట్లాడుతూ... గోళ్ళపాడు ఎస్టి కాలనీలో మీచింగ్ తుఫాన్ వల్ల గుడారాలు పాడైపోయి వర్షపు నీరు మొత్తం గుడిసెల్లో ఆగి, ఉండడానికి అవకాశం లేనంతగా నీట మునిగి ఇబ్బంది పడుతున్నారు. ఆ సమయంలో వారిని గుర్తించి వారి పేర్లను తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే చెంచు కాలనీలో భర్త లేక ఒంటరి మహిళలు చిన్నపిల్లలతో ఉన్నవాళ్లు గుడారాలు వేసుకొని నివసిస్తున్న టువంటి వాళ్ళకు ఆ గుడారాలు వర్షపు నీరు వల్ల మొత్తం కురుస్తూ ఇబ్బం ది పడుతూ ఉంటే వారిని కూడా గుర్తించి, ఈ రెండు కాలనీలో కలిపి 34 కుటుంబాలకు టార్పోలేన్ పట్టాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వెంకటరమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ డేవిడ్, మాజీ సర్పంచ్ కుమారి, కమ్యూనిటీ లీడర్ శ్రీలక్ష్మి, ఏ ఎన్ ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నాడు కళకళ-నేడు వెలవెల



గురజాల, మేజర్‌న్యూస్

నిన్నటి వరకు రాజకీయ నాయకులు, అధికార పార్టీకి చెందిన నాయకులతో కళకళ లాడిన తహసిల్దార్ కార్యాలయం నేడు తాహసిల్దార్ బదిలీ కావడంతో నేడు తాసిల్దార్ కార్యాలయం వెలవెల బోయింది. నూతన తాహసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాహసిల్దార్ కార్యాలయం ఎలా ఉంటుందో చూడాలి మరి.

# జగనన్న పాలనలో సామాజిక న్యాయం-వైకాపా నాయకులు



గురజాల,మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నారని, సామాజిక సాధికరతను చేతల్లో చూపిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురజాల పట్టణంలోనీ పల్నాడు కన్వెన్షన్ హాల్ నందు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి రుజువే నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ని నియమించారని, అనిల్ కుమార్ వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఎంతో చురుకుగా పనిచేస్తున్నారని సామాన్యుడు సైతం ఢిల్లీలో గళం వినిపించేందుకు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ని ప్రకటించడం రాజకీయాల్లోనే పెనుమార్పు అని అన్నారు. రాబోయే ఎన్నికలలో నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ను, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డిని అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ, దాచేపల్లి మార్కెట్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, మైనార్టీ నాయకులు నాసర్ సైదా, నాయకులు చల్లా కాశిబాబు, కర్రా గిరిబాబు, పీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగించాలి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలో ఎస్.ఎస్.ఎన్ కళాశాల వెనుక వైపు పాలపాడు రోడ్డులో ఏర్పాటు చేస్తున్న ఆర్చి,విగ్రహాలను తొలగించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం జిల్లా కలెక్టర్, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.నిత్యం రద్దీగా ఉండే పాలపాడు వెళ్లే రోడ్డులో ఆర్చి,విగ్రహ ఏర్పాటు వల్ల ప్రజా రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.పాలపాడు నుంచి వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు మిర్చి,పత్తి లోడులకు ఈ ఆర్చి అడ్డు తగులుతుందన్నారు.ఆర్చి,విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు అయోమయానికి గురై ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు.ప్రజా ప్రయోజనార్థం అక్రమంగా నిర్మించదల్చుకున్న ఆర్చి,విగ్రహ ఏర్పాటులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడూరు శేఖర్,చింతిరాల బాలు,మొహమ్మద్ రఫీ,మాబు,శివప్రసాద్,హరికృష్ణ,రఫీ,పొత్తూరి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ సాయి జూనియర్ కళాశాల వారి స్కాలర్షిప్ టెస్ట్



వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తూ ఐఐటి నీట్ ఎంసెట్ , ఇంటర్మీడియట్ విద్యా బోధన యందు స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి టౌన్ ఫస్ట్ సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ విశ్వ సాయి జూనియర్ కళాశాల వీరి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4 2024న ఆదివారము మరియు తిరిగి ఫిబ్రవరి 11 2024 ఆదివారము ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు స్కాలర్షిప్ టెస్టు నిర్వహిస్తున్నారు ఈ పరీక్షకు హాజరాగ విద్యార్థులు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు లాయర్స్ స్ట్రీట్ నందు గల విశ్వ సాయి జూనియర్ కళాశాల ప్రాంగణానికి రావలసిందిగా తెలియజేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ఫీజునందు రాయితీ ఇవ్వటం జరుగుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ మరియు ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది.

## జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావుకి సన్మానం



కారంపూడి,మేజర్‌న్యూస్

శుక్రవారం కారంపూడి జనసేన పార్టీ ఆఫీస్ లో కారంపూడి మండలం, మరియు గ్రామస్థాయిలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అందరూ కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మరియు, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పార్టీ భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో కేసనపల్లి కృష్ణ బాబు ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా నియమింపబడిన సీనియర్ నాయకులు నక్షత్రపు ప్రసాదరావును ఘనంగా శాలువలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తెలగనేని లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి పులి హరి, కన్వీనర్ బూసా రామాంజనేయులు, కారంపూడి మండల అధ్యక్షులు కేసానపల్లి కృష్ణ బాబు, కారంపూడి మండల, మరియు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## మండలాల కమిటీ ఎన్నిక



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్

మండలం లోని వెల్లటూరు గ్రామంలో. నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ రెవ : మేడేపల్లి ప్రభాకర్ రావు మందిరములో.పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. వైస్ ప్రెసిడెంట్ రెవ: అమృతపుడి యెహోషువ ఆధ్వర్యంలో. జిల్లా తరఫున మండలా లు కమిటీ నాయకులను ఎన్నిక చేయ బడ్డారు. ఈ కార్యక్ర మంలో చీఫ్ గెస్ట్ గా. జిల్లా ప్రెసిడెంట్ బిషప్ :%స్త్ర%. జయప్రకాష్ పాల్గొని సూచనలు సల హాలు ఇచ్చారు. కార్యక్రమంలో వినుకొండని యోజకవర్గం ప్రెసిడెంట్ రెవ : నంబల వెంకటే శ్వర్లు , అధ్యక్షత వహించారు. బొల్లాపల్లి మండలం ప్రెసిడెంట్ రెవ : ముటుకూరి గాలయ్య ప్రార్థించే ముగించారు. నియోజకవర్గ స్థాయిలో సేవకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ



కారంపూడి, మేజర్‌న్యూస్

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం పరిధిలోని వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమం కారంపూడి పట్నంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై మండల పరిధిలోని945 స్వయం సహాయక సంఘాల్లోని9459 సన్ను సభ్యులకు 6,94,00,000/ రూపాయల చెక్కును పంపిణీ చేసిన అనంతరం నరమాలపాడు గ్రామానికి చెందిన18 మందికి25,57 ఎకరాల డీకే పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలకు ఆసరాగా వారి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరా ద్వారా నగదు పంపిణీ జరుగుతుందని అన్నారు .రాబోయే ఎన్నికల్లో అక్క చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని కోరారు. దేశంలో ఈ ముఖ్యమంత్రి చేయని సంక్షేమాలని మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జయహొ జగన్మోహన్ రెడ్డి చేసి చూపారని ఇచ్చిన హామీలను 100% అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య. జడ్పిటిసి షఫీ. ఎంపీడీవో. శ్రీనివాస్ రెడ్డి. డిఆర్డిఏ. బాలు నాయక్. సర్పంచ్. రామావత్. ప్రమీల తేజ నాయక్. చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి. కొంగర సుబ్రహ్మణ్యం. గురజాల రామారావు . అమరయ్య కోరే సత్యం పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య

ఆదివారం
4 ఫిబ్రవరి
3వ పేజీ

పల్నాడు జిల్లా



### జగనన్న భూసర్వేలో

# భారీ అవకతవకలు

- ప్రభుత్వ భూములను బడా సంస్థకు కట్టబెట్టిన రెవెన్యూ అధికారులు
- భారీ మొత్తంలో చేతులు మారిన వైనం
- లోకాయుక్తలో గ్రామస్తుల ఫిర్యాదు

జగనన్న భూ సర్వేలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయి. నిరుపేదలకు సెంటు భూమి ఇవ్వటానికి సవాలక్ష కారణాలు చెప్పే అధికారులు ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారు. అక్రమాలపై గ్రామస్తులు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు.

**నరసరావుపేట మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా ఈపూరు మండలంలో జరిగిన భూముల రీసర్వే కార్యక్రమంలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని జిల్లా కలెక్టర్ శివశంకర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు కట్టబెట్టారని స్థానికులు అనుకుంటున్నారు. బొమ్మరాజుపల్లిలో 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న కోట్లు రూపాయిలు విలువైన ప్రభుత్వ భూములను చందన బ్రదర్స్ సంస్థలకు కట్టబెట్టారని రికార్డులు తెలుపుతున్నాయి . వారి సంస్థల పేర్లతో అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎల్‌పి నంబరు కూడా ఇచ్చారు. ఈ అక్రమాలు అవకతవకాల్లో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, వీఆర్వోలు ప్రధాన పాత్ర పోషించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అక్రమాలు ఇవీ...**

1). సర్వే నంబరు 22-2 లో ఉన్న 1.76 ఎకరాల ప్రభుత్వ భూమిని కొత్తగా చేపట్టిన భూ సర్వేలో 'సంపద ఆగ్రోస్' సంస్థ వారికి కట్టబెట్టి వారికి ఎల్ ఏ నంబర్ .155, ఖాతా నెంబరు.746 కూడా ఇచ్చారు.

2). సర్వే నంబరు 21-2లో ఉన్న 4.99ఎకరాల ప్రభుత్వ భూమిని..ధాత్రి ఆగ్రోస్, గంగా భవాని ఎల్ ఏ నంబర్ 189, ఖాతా నంబరు 686కు ఎక్కించారు.

3). సర్వే నంబరు 84-4లో ఉన్న 2.88ఎకరాల ప్రభుత్వ భూమిని.. సి బి ఆగ్రోస్ ఎల్ ఏ నంబరు 382, ఖాతా నంబరు 170కి కట్టబెట్టారు.

4).సర్వే నంబరు 77లో ఉన్న 3.71ఎకరాల ప్రభుత్వ భూమిని సి బి ఆగ్రోస్ ఎల్ ఏ నంబర్ .940, ఖాతా నంబరు.170 పేరుతో కట్టబెట్టారు.

5). సర్వే నంబరు 83-1లో ఉన్న 0.89ఎకరాల ప్రభుత్వ భూమిని చందన కేదారిస్ ఎల్ ఏ నంబర్.371, ఖాతా నంబరు 347కు కట్టబెట్టారు.

ఇవి కాకుండా ఈ గ్రామంలో ఇంకా అనేకమంది నుంచి భారీగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూములు కట్టబెట్టారనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి అక్రమార్కులకు కట్టబెట్టడానికి ఉన్నతస్థాయిలో ప్రయత్నాలను ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతుంది.

రెవెన్యూ అధికారుల అక్రమాలను రాష్ట్ర భూసర్వే ప్రధాన కమీషనర్ కు , లోకాయుక్త లో గ్రామస్తులు ఫిర్యాదు చేశాడు.

# మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

- 50 వేలు ఖాళీ ఉంటే 6100 పోస్టులకు నోటిఫికేషన్
- నిరుద్యోగులను మరొకసారి వంచిస్తున్నారు
- కల్లబొల్లి మాటలు చెబుతున్న బొత్స
- 1745 మంది యువత బలవన్మరణం పొందారు
- విద్యా వ్యవస్థలో మోగుతున్న ప్రమాద గంటికలు
- రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

విద్యావ్యవస్థలో ప్రమాదగంటికలు మోగుతున్నాయి. మరోసారి యువతను మోసం చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలుపులు తెరిచారు. ఇప్పటివరకు 1745 మంది యువత మృతి చెందారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్మోహన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ. 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్మోహన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారన్నారు. నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధమయ్యాడన్నారు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లు జగన్ చేసింది ఏం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందన్నారు . ఇప్పుడు జగన్ రెడ్డి కేవలం 6,100 ఇచ్చి మెగా డీఎస్సీగా చెప్పుకుంటున్నారన్నారు.నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా విద్యామంత్రి బొత్స సత్యనారాయణ కల్లబొల్లి మాటలు చెప్తున్నారన్నారు . ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండర్.. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే... ఏపీలో 24 శాతం ఉందన్నారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా జగన్మోహన్ రెడ్డి మార్చారన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్‌గా.. గంజాయి ఉత్పత్తిలో నంబర్ వన్‌గా రాష్ట్రాన్ని చేసి గంజాయాంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్మోహన్ రెడ్డి చేతగాని తనంతో రాష్ట్రవ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆరోపించారు.

# రాష్ట్రానికి గంజాయి శాపం జగన్ పాపమే

## మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట:- మేజర్ న్యూస్**

రాష్ట్ర భవిష్యత్‌ను చీకటిచేస్తోన్న గంజాయి శాపం ముఖ్యమంత్రి జగన్ పాపమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. నాడు చంద్రబాబు పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దిన రాష్ట్రాన్ని అయిదేళ్లలో జగన్ గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా, గంజాయిలో దేశంలోనే నెంబర్-1గా చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌తోనే ముడిపడి ఉండడం ఒకెత్తయితే, ఇప్పుడు పోలీసులే పక్క రాష్ట్రాల్లో గంజాయి అమ్ముతూ పట్టుబడడం కంటే రాష్ట్ర పతనావస్థకు నిదర్శనమేం కావాలని ప్రశ్నించారు. అయితే అందరు... పట్టుబడున్న గంజాయి ముఠాల్ని చూస్తున్నారని, వారి వెనకున్న సూత్రధారులు ఎవరో కూడా ఇప్పుడు ప్రజలకు తెలియాల్సిన సమయం వచ్చిందన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో ఈ గంజాయి ముఠాల కార్యకలాపాలన్నీ ముమ్మాటికి జే గ్యాంగ్ కనుసన్నల్లో జరుగుతున్నాయని మండిపడ్డారు. ఒకవైపు గంజాయిమత్తులో యువత చిత్తవుతున్నారు, వారి జీవితాలు బలైపోతున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా రాష్ట్రం తలదించుకోవాల్సి వస్తోన్న అధికార పార్టీ ధనదాహంతో ఈ సమస్యకు ఒక అంతుదరీ అన్నది లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. గంజాయి ముఠాలకు ప్రభుత్వ అండదండలున్నాయి అని తెలిసే పోలీసుకు కూడా స్మగ్లర్ల అవతారం ఎత్తారని సామాన్యప్రజల్లో కూడా చర్చ జరుగుతోందని తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వలేని, పరిశ్రమలు, పెట్టుబడులు తేలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో జగన్ రాష్ట్రాన్ని ఇలా గంజాయి, మత్తుపదార్థాలకు అడ్డాగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం, వంకాయలపాడులో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మేనమామగా ఉంటానంటూ కంసమామలా మారిన జగన్ వారి ఇంటర్ పరీక్షలను కూడా సకాలంలో నిర్వహించలేని దుస్థితికి చేరాడని ధ్వజమెత్తారు. కేవల తన సభల ప్రచారం కోసం, జనసమీకరణకు బస్సుల కోసం వారి పరీక్షల్నే వాయిదా వేసిన ఇలాంటి సైకోను రాష్ట్రంలో ఎప్పుడూ చూడలేదన్నారు ప్రత్తిపాటి. విద్యావ్యవస్థను కూడా తన స్వార్థ రాజకీయాల కు బలిపెట్టడం శోచనీయమని, ఇక డీఎస్సీ అభ్యర్థులకైతే జగన్ మోసాలకు కన్నీళ్లే మిగిలాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జగన్ తన నోటితోనే 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇప్పుడు ఎన్నికలకు రెండు నెలల ముందు కేవలం 6100 పోస్టులతో డీఎస్సీకి సిద్ధం కావడం నయవంచన, దగా కాక మరేంటన్నారు. ఒకవైపు పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రంలో 50వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని వెల్లడిస్తే 6వేల పోస్టులో డీఎస్సీ ఎలా ఇస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ తోనే సంక్షేమ రాజ్యం: ఎమ్మెల్యే కాసు

- మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్
- అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే కాసు
- వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ







గురజాల, మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమవుతుందని, ప్రతి వర్గానికి మంచి చేసిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కోరారు. మండలంలోని గొట్టిముక్కల, తేలుకుట్ల, దైద, పులిపాడు గంగవరం గ్రామాలలో శనివారం గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పర్యటించారు. ఆయా మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పులిపాడు గ్రామంలో సీనియర్ నాయకుల కొమ్మినేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ధైర్యంగా ఓట్లు అడుగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. గతంలో ఎన్నడు లేని విధంగా గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని, కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు. కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, చరిత్రలో ఎన్నడు లేని విధంగా గురజాల నియోజకవర్గం అభివృద్ధి చేసిన శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డికి ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. . ఈ కార్యక్రమాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎనుముల మురళీధర్ రెడ్డి, గురజాల నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్ మై వీరారెడ్డి, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, షేక్. బడేజాని, మన్నెం ప్రసాద్ రావు, దాచేపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకంద ఆంధ్రయ్య, గుంటూరు రైల్వే బోర్డు మెంబర్ కొమ్మినేని రవిశంకర్, అన్ని గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





## కారంపూడి శ్రీచక్ర సిమెంట్స్‌కు భారతీయ ప్రమణాల సంస్థ అవార్డు



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు ప్రాంతంలోని శ్రీచక్ర సిమెంట్స్ కు గత మూడు సంవత్సరాల నుండి మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తుందకుగాను భారతీయ ప్రమాణాల సంస్థ శ్రీచక్ర సిమెంట్స్ కు అప్రిసియేషన్ అవార్డు ప్రకటించిందని సంస్థ ఎం.డి విజయ్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో మానవుడు ఇంటి కలను నెరవేర్చుకోవలనే ఉద్దేశంతో ఉంటారని ఈ నేపథ్యంలో సొంత ఇంటి సాకరానికి మంచి క్వాలిటీ గల సిమెంట్ ను అందించడమే తమ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ నేపథ్యంలోనే శ్రీచక్ర సిమెంట్స్ కు భారతీయ ప్రమాణాల సంస్థ మంచి క్వాలిటీగల సిమెంట్ అని సర్టిఫికెట్ కూడా మంజూరు చేసిం దని అయన అన్నారు. తమ సంస్థ పై నమ్మకంతో ఉంటూ ప్రోత్సాహం అందించిన వినియోగదారులకు, డీలర్లకు అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీచక్ర సిమెంట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి: బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని తిమ్మాయపాలెం గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం మరియు వైయస్సార్ హెల్త్ సెంటర్ ల నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాలను ప్రారంభించిన బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, గ్రామంలో అభివృద్ధి చేయాలనే అలోచనకు గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు. అలా కాకుండా అభివృద్ధి కి అడ్డుకట్ట వేయాలని చూస్తే మనకే నష్టం అని అన్నారు. ఈనాటి ముఖ్యమంత్రి గారి చోరవతోనే ఇక్కడ ఇలా శాశ్వత కట్టడాలతో గ్రామ పరిపాలన వచ్చిందని గుర్తుచేశారు. చరిత్ర లోనే కనివిని ఎరగమని రీతి లో పరిపాలన చేస్తున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ వారు అధికారం లో ఉన్న 14 సంవత్సరాలు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పమని అడిగితే ఆ ప్రశ్న కు సమాధానం లేదని అన్నారు. నవరత్న పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందని తెలిపారు. అభివృద్ధి ని చేయటం చేతకాక ఎల్లో మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు . జివి ఆంజనేయులు 10 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్నా అభివృద్ధి ఎక్కడా కానరాని పరిస్థితి, త్రాగు నీటి సమస్య ను పరిష్కరించాలని కోట్లు దోచుకొని, ప్రజలకు బిందెల సంస్కృతి ని తీసుకొచ్చిన ఘనత జివి ఆంజనేయులుది, కాని ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిందెల సంస్కృతి కి చెరమగీతం పాడి 70 ఎకరాలుగా ఉన్న సింగర చెరువును 272 ఎకరాలుగా విస్తరణ చేసి మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. అలాగే మీ గ్రామం కు కూడా రోడ్డు నిర్మాణ పనులకు అడ్డుతగిలారు అభివృద్ధి చేయాలనే మనసు ఉంటే ఇలాంటి పనులు చేస్తారా..వినుకొండ లో ఎన్ ఎస్ పి కాలువ కట్ట పై రోడ్ లు, కొండ పైకి ఘాట్ రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణం తో పాటు, నూజండ్ల కు వెళ్లే రోడ్డు లో అండర్ ప్రాసెస్ బ్రిడ్జి నిర్మాణం, స్టేడియం, అన్యాక్రాంతం గా ఉన్న డిగ్రీ కళాశాల ను అభివృద్ధి చేయటం ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని తెలిపారు. ఎవరు ఎలాంటి వారో ప్రజలు గమనించాలని, అభివృద్ధి చేసేందుకు సహకరించాలని, నేను పుట్టి పెరిగిన నా ప్రాంతానికి నా వంతుగా చెప్పుకోదగిన అభివృద్ధి పనులు, ప్రజలకు మేలు చేయాలనేదే నా ఆశయమని అందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ కాదు అది దగా డీఎస్సీ

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదని డీఎస్సీ అభ్యర్థులను దగా చేస్తూ దగా డిఎస్సి విడుదల చేశారని మండిపడ్డారు.రాష్ట్రంలో 50,892 టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర లేపారని నిరుద్యోగులు మరొకసారి వంచించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా నోటిఫికేషన్ డ్రామాలాడుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఆంధ్ర రాష్ట్రంలో 50,892 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని



చెప్తే జగన్ రెడ్డి ప్రభుత్వం 6,100 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకుంటుందని మండిపడ్డారు. నిరుద్యోగుల ఆశల పై నీళ్లు చల్లి బొత్స కల్లబొల్లి మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఏటా జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. జగన్ నిర్వాకం వల్ల దేశంలో 11 శాతం నిరుద్యోగం ఉంటే రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం ఉందని యువతను నమ్మించి అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్ ను నిరుద్యోగ ఆంధ్ర ప్రదేశ్ గా జగన్ రెడ్డి మార్చారని ఎద్దేవ చేశారు.కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్ గా,గంజాయి అమ్మకాలతో గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ రెడ్డిదేనని అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో 1742 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్ గా మార్చితే వైసీపీ రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మార్చిందని ఆరోపించారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్ ను సూచిస్తున్నాయన్నారు. గంజాయి అమ్మకాలు వైసీపీ నాయకుల కనుసన్నల్లో జరుగుతున్నాయని,పోలీసులు గంజాయిని రవాణా చేస్తున్నారని 22 కిలోల గంజాయి కాకినాడ ఏపీఎస్పీ మూడో బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ ,మరో హెడ్ కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కారని వైసీపీ నాయకులు పోలీసులతో యదేచ్ఛగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు.పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారితే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందాని వాపోయారు.టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే వైసీపీ పాలనలో గంజాయి స్మగ్లింగ్లో ప్రథమ స్థానంలో ఉందని ఏపీకి ఈ దౌర్భాగ్య పరిస్థితి ఏంటని ఆవేదన చెందారు.జగన్ రెడ్డి రాజకీయ ఉపన్యాసాల కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేయించడం సరి కాదని అరవింద బాబు మండిపడ్డారు.ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదని విద్యార్థుల జీవితాలను నాశనం చేసే సైకో మామ అని ఆరోపించారు.జనాలను తరలించడానికి బస్సులు కావాలనే నెపంతో విద్యార్థుల పరీక్ష వాయిదా వేయించడం విద్యావ్యవస్థను సర్వ నాశనం చేయడమేనన్నారు.

సమాజం.. భిన్న సంస్కృతులు,భిన్న మతాలు,వ్యవహారాలు, కులాలు... పేదలు, ధనికులు.. సమాజం అనే వ్యవస్థలో ఉన్నాయి. ధనవంతుల పరిస్థితి ఎలా ఉన్నా.. తినడానికి తిండి లేక, కట్టుకోవడానికి బట్ట లేక, ఉండటానికి ఇల్లు లేక అనేకమంది సమాజంలో ఉన్నారు. అన్నమో రామచంద్ర అనే బడుగు జీవులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో అన్నార్థులకు ఆపన్న హస్తము అందించే అనేక స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ఉన్నాయి. అన్నా ఆపద అనే లోపే... మేమున్నామంటూ ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. వెనుకబడిన పలనాడు ప్రాంతంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాక, అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా రైతునుందిస్తున్న స్వచ్ఛంద సంస్థ "చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్" ఇప్పటికే పల్నాడు ప్రాంతంలో ముఖ్యంగా గురజాల నియోజకవర్గంలో వారు చేస్తున్న సేవలు అందరి మన్ననలను పొందుతున్నాయి. తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న చింతలపూడి బ్రదర్స్ అధికారం ఉంటే మరిన్ని సేవలు అందించవచ్చున్న భావనతో రాజకీయ ఆరంగ్రేటం చేశారు. 2024లో అసెంబ్లీకి పోటీ చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక మేనిఫెస్టోని తయారు చేసుకున్నారు. పల్నాడు అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న వీరి ప్రయాణం సాఫీగా సాగాలని అందరూ కోరుకుంటున్నారు.ఈ నేపథ్యంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చింతలపూడి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా "నేటి దినపత్రిక సూర్య " ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది.




- ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం.
- ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా
- ఆర్యవైశ్యుల వ్యాపారాల్లో వేలు పెడితే ఊరుకోం
- ఆపద వస్తే నేనున్నాను అనే వ్యక్తి చింతలపూడి శ్రీనివాసరావు
- మా కష్టార్జితంతో మేము ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నాము
- సేవ చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటాం
- నియోజకవర్గంలో ఉచిత బస్సు ద్వారా పేషంట్లకు భరోసా
- చదువుకోలేని పేద విద్యార్థులు ఉంటే ట్రస్టు ద్వారా సహాయం అందిస్తాం
- ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అనుకున్నది చేసి తీరతాం..

మీకోసం మీ చింతలపూడి







## అవినీతిరహిత గురజాల కోసం

# నేను సిద్ధం



**మేజర్ న్యూస్, దాచేపల్లి**

గురజాల నియోజకవర్గంలో పల్నాడు హాస్పిటల్స్ అంటే తెలియని వారు ఉండరు ఎందుకంటే ఇక్కడ డబ్బులు ఉన్నా లేకపోయినా చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత సేవలు అందిస్తారని పేషెంట్లు భరోసాగా ఉంటారు. ఆయనే చింతలపూడి శ్రీనివాసరావు వారి తమ్ముడు డాక్టర్ అశోక్ కుమార్ వీరిని పల్నాటి ప్రజలు పలనాటి కలియుగ కర్ణుడు అని ముద్దుగా పిలుచుకుంటారు. చింతలపూడి శ్రీనివాసరావు 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు 2024 ఎన్నికల్లో ఓ ప్రముఖ పార్టీ తరపున పోటీ చేయబోతున్నాం అని మాకు ఒక అవకాశం ఇవ్వండి ఇస్తే మేము గెలిచిన వెంటనే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామని ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఏ వ్యాపారం చేయాలన్న అది రాజకీయంతో ముడిపడి ఉందని రాజకీయ నాయకులకు ముడుపులు వెళ్తున్నాయని నియోజకవర్గంలో మేము గెలిస్తే వ్యాపారస్తులు అండగా ఉండి వారి వ్యాపారాల్లో ఎవర్ని వేలుపెట్టనీకుండా చేస్తామని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు. గురజాల నియోజక వర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో తయారుచేసి మన నియోజకవర్గానికి ఏమి కావాలో అది చేసి చూపిస్తామని శ్రీనివాసరావు అంటున్నారు. వీరు గత పది సంవత్సరాలుగా చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. వీరి నాన్న చింతలపూడి వెంకటేశ్వర్లు (పొట్టయ్య) జ్ఞాపకార్థం ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మధ్యకాలంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు హలో నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఒక్కొక్క రైతుకు 6000 రూపాయలు చొప్పున నియోజకవర్గంలో రైతులకు మేమున్నాము అంటూ చిరు సాయం అందించారు. అంతేకాకుండా ఆడబిడ్డలకు అండగా కళ్యాణ కానుక మన ఆడబిడ్డ మన బాధ్యత కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పెళ్లి చేసుకుంటున్న ఆడబిడ్డలకు తాళిబొట్టు చీరసారే పసుపు కుంకుమ అందించి ప్రతి ఆడ బిడ్డకు అన్నగా నేనున్నా అంటూ ధైర్యం చెప్పారు. అంతేకాకుండా చదువుకోలేని పేద స్థితిలో ఉన్న విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తామని అన్నారు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతు ఆపరేషన్ చేపించుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి వారి ట్రస్టు ద్వారా సగం ఖర్చు పైగా భరాయించి వారికి ఆపరేషన్ చేయించి ఉచిత మందులు ఛార్జీలతో సహా ఇచ్చి మా ఇళ్ళల్లో దీపాలు పెడుతున్నారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు వారు సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులు వాస్తవాలు ప్రజలకు తెలియపరచడం కోసం రాత్రింబవళ్లు కష్టపడుతూ ఉంటారు అటువంటి వారికి మనం సేవ చేయాలి అనే ఉద్దేశంతో వారి ట్రస్టు ద్వారా పలనాడు హాస్పిటల్స్‌లో జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లెటూరు కూడా పల్నాడు హాస్పిటల్స్ ద్వారా ఉచిత బస్సు గ్రామంలో వారానికి ఒకసారి వస్తుందని ఆ బస్సులో ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆ ఉచిత బస్సులో వచ్చి వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తామని పేషెంట్లకు తమ ట్రస్టు ద్వారా ఐదు రూపాయలకే భోజనాన్ని అందిస్తూ ట్రస్ట్ సేవలను విస్తృతం చేశారు అంతేకాకుండా గతంలో తమ మిత్రులతోటి బంధువులతోటి సంప్రదించకుండా జనసేన తరఫున పోటీ చేశామని ఈసారి అలా కాకుండా అందరిని సంప్రదించి వారి అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరేది తెలియపరుస్తామని అన్నారు గురజాల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మా ప్రణాళిక ఉంటుందని అపూర్వ సోదరులు అంటున్నారు. ఏది ఏమైనా పల్నాడు ప్రాంతంలో ఇన్ని సేవా కార్యక్రమాలు అందిస్తున్న చింతలపూడి బ్రదర్స్‌కు గురజాల నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడతారని రాజకీయాల్లో ఉంటే ఇంకా మెండుగా సేవలందిస్తారని ప్రజలు అనుకుంటున్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జీవి ఆర్థిక సాయం



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్

మండలంలోని,రావులాపురం గ్రామం లో పల్లెబోయిన రామాంజి , పల్లెబోయిన పేరయ్య వాళ్ళవి రెండు పూరీలు దగ్ధమయ్యాయి.అది తెలుసుకున్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆర్థిక సహాయం , నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో డిఎస్సీ పై నిరసన




వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేశారని చెవిలో పువ్వులు పెట్టుకొని కింద కూర్చొని ముందు కాలీల ఆకులతో ఎదురుగా చేపలను చూపిస్తూ అదిగదిగో మెగా డీఎస్సీ ఇది ఇదిగో మెగా డీఎస్సీ అంటు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నియోజవర్గ టీఎన్ఎస్ ఎఫ్ అధ్యక్షులు నర్ర కిషోర్,పల్నాడు జిల్లా టిఎన్ఎస్ అధికార ప్రతినిధి వీం గంధం ప్రశాంత్,నియోజవర్గ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పణిదీపు వెంకట సాయి, కార్యదర్శి కాకాని బ్రహ్మనాయుడు,కురిచేటి నాగేశ్వరరావు టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి లు కార్యదర్శి లక్ష్మణ్,శౌరి బాబు,దొడ్డ గురు బ్రహ్మం,సిహెచ్ గోపి,మణికంత తదితరులు పాల్గొన్నారు.

## 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా లో 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక ఏ ఎమ్ రెడ్డి కాలేజ్ లో విద్యార్థులకు రహదరి భద్రత పై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్ కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. చుట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన తెలిపారు. 2 వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని ఆయన విద్యార్థులకు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని అయన తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారా యణ ప్రసాద్ ఆక్సిడెంట్స్ జరగడానికి గల పలు కారణాలను విద్యార్థులకు వివరించారు. వీడియో ప్రదర్శన ద్వారా మోటార్ వాహన చట్టం లోని రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ని విధ్యార్థులకు వివారించారు. ఇంకా ఈ సదస్సు లో అసిస్టంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రావ్య , ఏ ఎం రెడ్డి కాలేజ్ సెక్రటరీ శాంతి, ప్రిన్సిపల్ భార్గవ్ భూషణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గురజాల, మేజర్‌న్యూస్ : పసర్లపాడు నుండి వచ్చే 33 కెవి లైను రెంటచింతల దగ్గర నుండి గురజాల మధ్యలో నేషనల్ హైవే రోడ్డు కన్స్ట్రక్షన్స్ జరుగుతున్న సందర్భంగా 33 Kv లైన్ రోడ్డు కీ చాలా దగ్గరగా ఉంది. కావున వచ్చిపోయే లారీలకు ఇబ్బందిగా ఉంది కనుక ఆ ఉన్న స్తంభాలు తీసేసి పెద్ద ఇనుప టవర్లను ఆ రోడ్డు క్రాసింగ్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున గురజాల, పులిపాడు , దైద గ్రామాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు కరెంటు నిలిపివేయడం జరుగుతుందనీ విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనించి కరెంటు సంబంధించిన ఏ పనులు ఉన్నాగాని ముందుగానే చేసుకోవాల్సిందిగా కోరారు.

# మహాసభను జయప్రదం చేయండి

వినుకొండ, మేజర్‌న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు విద్యావ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను వారి తల్లదండ్రులకు మోసం చేస్తూ మేము అవి చేశాం,ఇవి చేశాం అని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పుకుంటూ వారికి విద్యార్థులకు ఇవ్వవలసిన నిధులు వారికి ఇవ్వకుండా, విద్యార్థులకు ఇస్తామన్న వసతి దీవెన,ఫీజ్ రీఎంబర్స్ మెంట్ సకాలం లో అందించకపోవటం వల్ల ఎంతో మంది విద్యార్థులు వారి చదువులు (డిగ్రీలు) అయిపోయిన తరువాత కూడా సర్టిఫికెట్స్ తెచ్చుకొలేక వేలకు వేలు ఫీజు లు కట్టలేక కూలీ పనులు చేసుకుంటూ వున్నారు !ఇలా సకాలం లో ఫీజు లు చెల్లించకపోవడం వల్ల చాలా విద్యాసంస్థలు అద్దెలు, జీతాలు కూడా చెల్లించటానికి చాలా ఇబ్బందులు పడుతున్నాయి. ప్రైవేట్ కళాశాలలో చదివే పి.జి విద్యార్థులకు జి.ఓ. నెంబర్ 77 ద్వారా వసతి దీవెన, ఫీజు రీఎంబర్స్ మెంట్ వర్తించకుండా చేశారు. యస్.సి. ,యస్.టి. బి.సి విద్యార్థులకు హాస్టల్స్ లో వుండే కనీస సౌకర్యలు కూడా కల్పించలేని స్థాయిలో వున్న ప్రభుత్వం పై ఎప్పటికపుడు మిగతా విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తూ, ఎప్పటికపుడు వారు చేస్తున్న మోసాలను విద్యార్థులకు తెలియచేస్తూ, విద్యార్థుల పక్షాన పోరాడుతూ సంక్షేమ హాస్టల్స్ లో మెస్ చార్జీలను పెంచాలని,వారికి నాణ్యమైన భోజనం, సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్ లో ఉంటున్న విద్యార్థులకు సరైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురా వాలని ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో ఫీజు



లు చెల్లించి, విద్యార్థులకు యాజమాన్యాలకు న్యాయం జరిగే విధంగా పోరాడతామని రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్ అన్నారు. అనంతరం ఫిబ్రవరి 10 న నరసరావుపేట పట్టణంలో జరిగే మొట్ట మొదటి జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ కారంపూడి రోడ్డు లోని ఆర్. వి. వై. ఎస్. కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. వి. వై. ఎస్. నాయకులు రాచపూడి రాజు,తలారి నాగేంద్ర బాబు, భవనాసి నరేంద్ర,మహేష్ చారిలు పాల్గొన్నారు.

## వికలాంగుల కోసం ఒకరోజు: జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ వినూత్న కార్యక్రమం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపడుతూ అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. తాజాగా వికలాంగులు, బదిరిలు,, అందుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి నెల నాలుగో తేదీన వారి సమస్యలు విని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ తెలిపారు. అందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బదిరులు, వికలాంగులు, అందుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం నిర్వహించారు.



జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి చాలా మంది పాల్గొన్నారు. తొలత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేశారు, అనంతరం జిల్లా కలెక్టర్ శివ శంకర్ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను పిలిచి, వెంటనే పరిష్కరించాలని సూచించారు.వారిలో భరోసా కల్పించారు.సుమరు 70 మంది తమ సమస్యలను విన్నవించారు. ఇంతటి గొప్ప కార్యక్రమము రూపొందించిన జిల్లా కలెక్టర్ ను వికలాంగులు అంధులు అభినందించారు.తమ సమస్యలపై నెలకొల్పిన కార్యక్రమం పై హర్షంవ్యక్తం చేసారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన దివ్యాంగులకు, భోజనము వసతిని కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వినాయకం, జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ ఏడి సువార్త, డీ.ఎం.హెచ్.వో రవి, డి.సి. హెచ్.ఎస్ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## 'లింగ నిర్ధారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి'

నరసరావుపేట, మేజర్‌న్యూస్

జిల్లా స్థాయి మల్టీ మెంబెర్ అప్ర్పోప్రైట ఆథారిటీ మరియు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సంయుక్త సమావేశం శనివారం పలనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ శివ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిర్ధారణ చట్టము 1994 ను సమర్ధవంతంగా అమలు చేయాలని, ఈ చట్టం పరిధిని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, లింగ నిర్ధారణ చేయుట చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ చేసినట్లు తెలియ వచ్చినప్పుడు చట్ట పరిధిలో శిక్షారులవుతారని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు 161 ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టము పరిధి కింద అనుమతులు ఇవ్వబడ్డాయని, వీరందరూ కూడా చట్ట ప్రకారము నిబం ధనలకు లోబడి అన్ని రకాల రికార్డులను సక్రమంగా అమలు చేయవలసిందిగా హెచ్చ రించారు. సదరు మీటింగులో జిల్లాలో కొత్తగా 4 స్కాన్ సెంటర్లకు, 10 రెన్యువల్స్ కు ,మరియు 9 మార్పులకొరకు నమోదు చేసుకున్న వారికి లింగ నిర్ధారణ చట్టం కింద అనుమతులు మంజూరు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ రవి , డాక్టర్ బి. గీతాంజలి నోడల్ ఆఫీసర్, డాక్టర్ రంగారావు డి సి హెచ్ ఎస్ , డాక్టర్ ఎం వసంత కిరణ్, రెడ్ క్రాస్ సొసైటీ, అడిషనల్ ఎస్పీ రవిచంద్ర , డాక్టర్ హనుమ కుమార్ నోడల్ ఆఫీసర్, శోభారాణి గైనకాలజిస్ట్ సత్తెనపల్లి , డాక్టర్ గిరి రాజు ఎండి జనరల్ మెడిసిన్, డాక్టర్ చార్లెస్ వెస్లీ మెడికల్ ఆఫీసర్ మాచర్ల , కే సాంబశివరావు డిప్యూటీ డెమో, డాక్టర్ ప్రసాద్ నాయక్ మెడికల్ ఆఫీసర్ గణపవరం పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థికి గోల్డ్ మెడల్

నరసరావుపేట మేజర్ న్యూస్

జేఎన్టీయూ యునివర్సిటి కాకినాడలో జరిగిన 10వ స్నాతకోత్సవంలో స్థానిక ఈశ్వర్ కళాశాల విధ్యార్థి కుర్ల ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని కళాశాల ప్రిన్సిపల్ దా జీ నాగమల్లేశ్వర రావు శనివారం తెలిపారు. ఇది కళాశాలకు ఐదవ గోల్డ్ మెడల్ అని తెలియజేశారు. 2015 వ సంవత్సరంలో మొదటి గోల్డ్ మెడల్ అందుకోగా 2017, 2019, 2022, మరియు 2024 వ సంవత్సరాలలో యునివర్సిటీ స్థాయిలో వరుసగా 5 గోల్డ్ మెడల్స్ ను ఈశ్వర్ కళాశాల కైవసం చేసుకుందని తెలియజేశారు.కుర్తి వెంకట రెడ్డి, ప్రభావతమ్మ దంపతులకు జన్మించిన ప్రేమ్ కుమార్ రెడ్డి తన 10వ తరగతి నుండే చదువులో చాలా చురుకుగా ఉండేవాడు. తన 10వ తరగతిలో 9.8 సిజిపిఏ సాధించాడు. తరువాత తనకు ఆటోమొబైల్ రంగంలో ఉన్న ఆసక్షివల్ల డిప్లొమా కోర్సు లోని ఆటోమొబైల్ విభాగాన్ని ఎందుకొని అందులో 85శాతం మార్కులు సాధించారు తదుపరి ఈశ్వర్ కళాశాల లో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో చెరీ 7.78 సిజిపిఏ తో యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్ సాదించారు.

## బీసీ బాలికల హాస్టల్ లో సమస్యలను సొంతం ఖర్చులతో పరిష్కరించిన వార్డెన్

మాచవరం, మేజర్‌న్యూస్

మండలంలోని మాచవరం బీసీ బాలికల హాస్టల్ లో సమస్యలను తన సొంత ఖర్చుతో పరిష్కరించిన వార్డెన్ శారద రవికుమారి కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినిలు మండలలో బిసి బాలికల హాస్టల్ నందు విద్యార్థినిలకు సదుపాయాలు సరిగా లేవని మీడియా ద్వారా వీడియోలు వైర్లు కావడంతో అధికారులు వెంటనే స్పందించి, బీసీ హాస్టల్ పై వెంటనే తనిఖీ నిర్వహించారు .పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు మాచవరం మండలం స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు మహిళా వార్డెన్ శారదా రవికుమారి కి వెంటనే హాస్టల్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆమెకు ఆదేశాలు జారీ చేశారు. బీసీ హాస్టల్ వార్డెన్ శారద రవి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నో చోట్ల పని చేశానని 100, 200 వందలు మంది పిల్లలు ఉన్న చోట కూడా ఇటువంటి సమస్యలు ఎదుర్కోలేదని ప్రస్తుతం రెంటుచింతల బీసీ హాస్టల్ నందు రెగ్యులర్ వార్డెన్ గా పనిచేస్తున్నానని అధికారుల ఆదేశాల మేరకు




మాచవరం మండలంలోని బీసీ హాస్టల్ నందు ఇన్చార్జి వార్డెన్ గా పనిచేస్తున్నానని ఆమె అన్నారు. నా ఆరోగ్యం సరిగా ఉండకపోవడంతో రెండు రోజులపాటు లీవ్ లో ఉన్నాను అని చెప్పారు. విద్యార్థినిలకు చిన్నపాటి లోపం జరిగిందని, వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. విద్యార్థినిలు కి సమస్యలు ఉన్నాయని నాదృష్టికి తీసుకు రాలేదని, నాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విద్యార్థినిలు వంట చేసే మహిళలు సహాయంతో మీడియా ప్రతినిధిని రాత్రి 8 గంటల సమయంలో లోపలికి రానిచ్చి వీడియోలు తీసి వైరల్ చేసే విధంగా చేశారని, హాస్టల్ వార్డెన్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆమె సొంత ఖర్చులతో హాస్టల్లో ఉన్న రూములోని లోపలి సైడ్ గదులను బాత్రూం డోర్స్ గదులను బాత్రూం దగ్గర విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని, మీకు ఇంకేమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలని మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థినిలు మాట్లాడుతూ మా హాస్టల్లో ఉన్న సమస్యలను మాకు అన్నం సరిగా పెట్టట్లేదని బాత్రూం డోర్లకు గడులు లేవని మే ము నిద్రించే రూముల తలుపులకు లోపల గళ్ళు లేవని నైట్ వాచ్మెన్ కావాలని టూషన్ చెప్పే టీచర్ కావాలని అన్నారు. వార్డెన్ కు మీరు ముందుగా తెలపలేదని ముందుగానే తెలిపితే ఇంత సమస్య ఉండేది కాదని చాలా బాధపడుతున్నామని తెలిపారు. వెంటనే మా సమస్యలపై వార్డెన్ తన సొంత ఖర్చులతో వార్డెన్ మేడం శారద రవి కుమారి స్పందించి మా సమస్యలను పరిష్కరించి నందుకు విద్యార్థినిలు అందరం కలిసి వార్డెన్ మేడంకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు.

# బాబు వస్తేనే రాష్ట్రానికి భరోసా, యువతకు ఉద్యోగాలు:ప్రత్తిపాడు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
మండలంలో ఉన్న గోపాళంవారిపాలెంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, సూపర్ సిక్స్ హామీల ద్వారా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకుని రాబోతున్న అభివృద్ధి, సంక్షేమ విప్లవం గురించి ప్రజలకు వివరించారు. తెదేపా హామీల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాళంవారి పాలెంలో 20 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో తెదేపాలో చేరాయి. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ గడిచిన అయిదేళ్లతో అబద్ధాలు, అరెస్టులు, అడ్డగోలు



పన్నులు, హత్యలు, ప్రత్యర్థులపై కేసులు తప్ప జగన్ రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలన్నారు మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఐదేళ్ల వైకాపా పాలన చూశాక చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే జగన్ నిలువెత్తు మోసం, విధ్వంసానికి మారుపేరు అని ప్రజలే అనుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న లక్షలమంది నిరుద్యోగుల కలలు నెరవేరాలన్నా, ఆగిపోయిన అమరావతి, పోలవరం తిరిగి పట్టాలెక్కాలన్నా, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, జీవనప్రమాణాలు పెరగాలన్నా చంద్రబాబే తిరిగి సీఎంగా రావాలని ప్రజంతా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని, అందుకోసం బటన్ నొక్కడానికి ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కన్నా... మహిళలంటేనే "అంబటి"కి మక్కువ...!!

## పదవులను అమ్ముకోవడంలో అతనికి అతనే సాటి...!

## ఘాటు వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు "మర్రి"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:
రానున్న సాధారణ ఎన్నికల్లో మంత్రి అంబటి రాంబాబు ఓటమి ఖాయమని సీనియర్ న్యాయవాది, వైసీపీ నాయకులు మర్రి వెంకట సుబ్బారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం కార్తీక్ రెసిడెన్సీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబటికి అభివృద్ధి కన్నా మహిళలంటేనే మక్కువ ఎక్కువని విమర్శించారు. పదవులను అమ్ముకోవడంలో ఆయన దిట్ట...నోటి దూలతో నాయకులు, కార్యకర్తలను దూరం చేసుకున్నారన్నారు. అంబటి రాంబాబు పదవులను అమ్ముకున్నారని విమర్శలు చేసిన మర్రి వెంకట సుబ్బారెడ్డి, అభివృద్ధి చేయక పోగా పార్టీ కోసం పనిచేసే వారిని నోటికొచ్చినట్లు వ్యంగ్యంగా మాట్లాడుతూ ఈరోజు పార్టీకి అందరినీ దూరం చేశారన్నారు. ముప్పాళ్ళ ఎంపీపీ సీటును 40 లక్షలకి, సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని కోటి 40లక్షలకి, రాజుపాలెం ఎంపీపీని 25 లక్షలకు, సత్తెనపల్లి వైస్ ఎంపీపీ దగ్గర పది లక్షల రూపాయలు తీసుకున్నట్లు ఆరోపించారు. ఆయనకు పార్టీ మళ్లీ టిక్కెట్ కేటాయిస్తే దారుణంగా ఓడిపోతారని జోస్యం చెప్పారు. పార్టీ అధికారంలోకి రావాలంటే అంబటిని ఇక్కడి నుండి తక్షణమే పంపించాలని, లేని పక్షంలో పార్టీ వారే ఓడించి తీరుతారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పోలీస్ స్టేషన్లో దొంగలు పడ్డారు






నరసరావుపేట మేజర్‌న్యూస్
పోలీస్ స్టేషన్లో దొంగతనం జరిగింది. ఒక ద్విచక్ర వాహనం మాయమైంది. సాధారణంగా ఎక్కడైనా దొంగతనం జరిగితే బాధితులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ని ఆశ్రయిస్తారు. అలాంటిది పోలీస్ స్టేషన్లోనే దొంగతనం జరిగితే ఎవరిని ఆశ్రయించాలో అర్థం కాని పరిస్థితి. ఈ విచిత్ర సంఘటన నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత మూడు రోజుల క్రితం రావిపాడు రోడ్ లోని పార్కు సమీపంలో అర్ధరాత్రి గంజాయి సేవిస్తున్నా యువకులపై పోలీసులు దాడి చేశారు. ట్రైనీ డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగినట్లు సమాచారం. సంఘటనలో మూడు ద్విచక్ర వాహనాలను, గంజాయి సేవించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలియ వచ్చింది. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి పురోగతి చందనీయకుండా పోలీస్‌స్టేషన్లో సెటిల్మెంట్ చేసినట్లు తెలిసింది. ఒక్కొక్క ద్విచక్ర వాహనం దారుని నుంచి కొంత మొత్తంలో డబ్బులు తీసుకుని రెండు ద్విచక్ర వాహనాల వారిని విడిచిపెట్టినట్లు తెలియ వచ్చింది. మూడో వాహనాన్ని పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. అయితే ఇక్కడే పెద్ద ఆసక్తి గల సంఘటన జరిగింది. గతంలో ఇదే స్టేషన్లో పనిచేసిన ఏఎస్ఐ అవినీతి అక్రమాలు ఎదుర్కొని సస్పెండ్ అయ్యారు. అతని కొడుకు పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండ ఆ మూడో వాహనాన్ని దొంగిలించాడని తెలిసింది. అయితే మరుసటిరోజు ఆ వాహనదారుడు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తన వాహనాన్ని ఇవ్వాల్సిందిగా కోరాడు. పోలీస్ స్టేషన్లో వాహనం కనిపించకపోవడం వల్ల ఉలిక్కిపడిన పోలీసులు వాహనం ఏమైందని విచారణ చేపట్టారు. దాంతో సీసీ కెమెరాలు పరిశీలించగా ఏఎస్ఐ కొడుకుతో పాటు అతని స్నేహితులు మరో ఇద్దరు కలిసి దొంగిలించినట్లుగా పోలీసులు గుర్తించారని తెలిసింది. దాంతో అతని అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. అయితే సదరు ఏఎస్ఐ తన కుమారుడ్ని కాపాడుకోవడం కోసం జిల్లా ఎస్పీస్థాయి అధికారులతో పైరవీలు చేస్తున్నారని తెలియ వచ్చింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అక్రమాలకు పాల్పడితే ఈ వ్యవస్థలను కాపాడేదెవరో అర్థం కావట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ప్రధానంగా గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన పోలీసులు ఆ దిశగా పనిచేయలేదని చెప్పవచ్చు.

# మృతురాలి కుటుంబానికి టీడీపీ నేతల ఆర్థికసాయం



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్:
గత గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమావత్ బుజ్జి బాయ్ కుటుంబాన్ని మాచర్ల టీడీపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు పరామర్శించారు. చింతలతండాలోని మృతురాలి స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబసభ్యులకు రూ.10 వేల ఆర్థికసహాయం అందజేశారు. తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మాచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేరేటి వీరస్వామి యాదవ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, రెడ్యానాయక్, మాజీమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షులు పులుసు శివారెడ్డి,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పెన్నంశెట్టి, కృష్ణ, రామావత్ స్వామి నాయక్, రాజ్‌కుమార్, అప్పలరాజు, ఏరుపల్లి వెంకటేశ్వర్లు, పోచపల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



చిలకలూరిపేట మేజర్‌న్యూస్
చిలకలూరిపేట పురపాలక సంఘం మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు మునిసిపల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు, ఆధ్వర్యంలో వార్డ్‌అడ్మిన్స్, వార్డు రెవెన్యూ సెక్రటరిలు, వార్డు ఏఎన్ఎం సెక్రటరిలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ ప్రాపర్టీటాక్స్, వాటర్‌టాక్స్ బకాయిల్లు సకాలంలో వసూలు చేయవలసి నదిగాను దానికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపందించ వల సినదిగా వార్డు అడ్మిన్స్‌కు, రెవెన్యూ సిబ్బందికి తగు ఆదేశాలు జారి చేశారు. అదే విధంగా వార్డ్ అడ్మిన్స్, వార్డు రెవెన్యూ సెక్రటరిలు నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు జారి చేసిన ఇంటి పట్టలను రిజిస్ట్రేషన్ ప్రక్రియ తర్వాతిగా పూర్తి చేయ వలసిన దిగాను, వార్డు ఏఎన్ఎం సెక్రటరిలు ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డ్స్, ఆరోగ్యశ్రీ కార్డులను లబ్దిదారులకు అంద చేయవలసినదిగా ఆదేశించారు. కమీషనర్ వెంట రెవెన్యూ ఆఫీసర్ షేక్ మొహిద్దిన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.సునీత, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదా తెచ్చావా

## ఎస్సీ సెల్ నాయకుల ప్రశ్న



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:
రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకువస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదా తెచ్చావా... అంటూ ఎస్సీ సెల్ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం స్థానిక "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలవరం పూర్తి చేసావా...? జాబ్ కాలండర్ ఇచ్చావా...కంపెనీలు తెచ్చావా.. మద్యపాన నిషేధం చేసావా..కరెంటు చార్జీలు తగ్గించావా...రాష్ట్రఆదాయం పెంచావా... అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ ఇస్తామన్నారు. 200 యూనిట్ల కరెంటు ఫ్రీ ఇచ్చావా...ఇవన్నీ చేయకుండా నువ్వు దేనికి "సిద్ధం".. అని ప్రశ్నించారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బందారు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ బల్లేపల్లి సురేష్ కుమార్, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చిలక చంటి, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలిసిల వెంకట్రావు, నాయకులు బుల్లా నాగరాజు, ఇశ్రాయేలు, బొలమాల ప్రభుదాసు, జయరావు 19 వ వార్డు ప్రెసిడెంట్ చిలకా శ్యామ్, 8 వార్డు ప్రెసిడెంట్ జంగాల శ్రీనివాస్, చింతపల్లి అజయ్, నాగేళ్ల రామారావు గుబిలి చెంచయ్య, స్టాండ్లీ పాల్గొన్నారు.

# 'కన్నా' సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:
సత్తెనపల్లి నియోజకవర్గంలో అధికారపార్టీ వైస్సార్సీపీ నుండి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సత్తెనపల్లి పట్టణంలోని దూపగుంట్ల జానకి రామయ్య, గుంటూరు ఆశీర్వాదం, సర్వేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు "దేశం" తీర్థం పుచ్చుకున్నారు. 1వ వార్డు నుంచి కారసాని మల్లికార్జున్‌రావు, 31వ వార్డు నుండి బిట్ర లోకేష్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్రకార్య నిర్వాహ కార్యదర్శి యేలినేడీ రామస్వామి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# క్రీస్తుకాలనీ, రూత్ డైక్‌మెన్ నగర్‌లలో పర్యటించిన మల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలోని 11వ వార్డు క్రీస్తుకాలనీ, రూత్ డైక్‌మెన్ నగర్‌లలో మల్లెల రాజేష్‌నాయుడు శనివారం మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, కౌన్సిలర్ మానుకొండ మాధవిలత, నాయకులతో కలసి పర్యటించారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. క్రీస్తుకాలనీలో సైడ్ డ్రైన్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజానీకం రాజేష్ దృష్టికి తీసుకు వచ్చారు. అదేవిధంగా రూత్ డైక్‌మెన్ నగర్‌లో సబ్ స్టేషన్ వద్ద పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టుతో రాకపోకలు స్తంభించడంతోపాటు సైడ్ డ్రైన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు రాజేష్ దృష్టికి తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ క్రీస్తుకాలనీ, రూత్‌డైక్‌మెన్ నగర్‌లలో ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను యుద్ధప్రాతిపధికన పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సీహెచ్.గోవిందరావు, డీఈ తోట వెంకటరమణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లి వెంకటరెడ్డి, మానుకొండ అక్కిరెడ్డి, శేషిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, సాతులూరి కోటి, వడ్లాన అలెగ్జాండర్, దార్ల ఏలియా, పబ్బతి దాసు, ఏలిషా, చుక్కా డేవిడ్, మానుకొండ శ్రీనివాసరెడ్డి, చిన్నా, కల్లి శ్రీనివాసరెడ్డి, బైకా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమమే టిడిపి ధ్యేయం

**బీసీ కులాలపై దాడులు పెరిగాయి - టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో తో అభివృద్ధి**

**నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో - కష్టపడిన ప్రతి వారిని అక్కున చేర్చుకుంటాం**

**రానున్నది టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం - నియోజకవర్గంలో 15 వేల మందికి ఉపాధి కల్పించే ఏర్పాటు**

**బిసి సదస్సులో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

బీసీ సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, బీసీల పేటెంట్ హక్కు టిడిపి దేనని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి మాచవరం పిడుగురాళ్ల మండలాలకు దాచేపల్లిలో ఏర్పాటు చేసిన జయహో బీసీ అసలు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక జయహో బీసీ సదస్సుకు బీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరపతినేని మాట్లాడుతూ బీసీలపై దాడులు అధికమయ్యాయి అన్నారు. అనేకమంది మీరు పెట్టే చిత్రహింసలకు మృతి చెందటం కూడా జరిగిందన్నారు. మాచర్లలో తెలుగుదేశం పార్టీకి చెందిన చంద్రయాన్ని నాయకుడిని విచక్షణ రహితంగా చంపారన్నారు. బీసీలపై ప్రేమ ఉన్న చంద్రబాబు నాయుడు మాచర్ల వచ్చే ఆయన పాడే మోసారన్నారు. 25 లక్షల రూపాయలైనా కుటుంబానికి కూడా అందజేయడం జరిగింది అన్నారు. బీసీల హక్కుగా ఉన్న తెలుగుదేశం పార్టీ బీసీల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టబోతుందన్నారు. రానున్న కాలంలో బీసీలకు భద్రత కల్పించి,ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. గురజాల నియోజకవర్గంలో వికృత రాజ్యం ఏలుతున్నారన్నారు. అనేక అక్రమాలకు తెర తీశారు అన్నారు. భూములు అక్రమణ, అఘాయిత్యాలు, అక్రమ మద్యం అమ్మకాలు, పేకాట క్లబ్బులను నడిపారు అన్నారు. రాబోయేది తెలుగుదేశం జనసేన ప్రభుత్వమని అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తామన్నారు. ఉపాధి లేక అనేక మంది వలస పోయారని, అలాంటి వారిని గుర్తించి ఉపాధి కల్పిస్తామన్నారు. అనేకమందికి హెల్త్ పాలసీ లేవని, అలాంటి వారిని గుర్తించి, ప్రీమియం సొంతగా కట్టి వారికి పది లక్షలు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో ప్రకారం తెలుగుదేశం పార్టీ మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తుంటే, నియోజకవర్గంలో నేను సొంతగా మరో సిలిండర్ ఉచితంగా ఇస్తానన్నారు. హిందూ ముస్లిం క్రైస్తవులనే తేడా లేకుండా అందర్నీ సమాన ప్రాతిపదిక చూసుకుంటానన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, ఏప్రిల్ 15వ తారీకు గాని 16వ తారీకు గాని జరగవచ్చన్నారు. ఇలాంటి తరుణంలో కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రెండు మాసాలు కష్టపడండి... వచ్చే ఐదేళ్లు నేను గుండెల్లో పెట్టి చూసుకుంటాను అని ఎరపతినేని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో బీసీలంతా సంఘటితం కావలసిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో అనేక సదస్సులు నిర్వహించాలని ఉన్నా సమయాభావం కారణంగా వాటిని చేపట్టలేకపోతున్నామన్నారు. 8న మాచవరంలో, 9 న గురజాలలో జయహో బీసీ సదస్సు ఉంటుందన్నారు. దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశ్వరరావు జాతీయ క్రమ శిక్షణ సంగం సభ్యులు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు వసంత సత్యనారాయణ,కర్నాటి వరలక్ష్మి రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి, బెల్లంకొండ చంద్రశేఖర్ (బద్రి) దాచేపల్లి మండల పార్టీ కన్వీనర్, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ గురజాల మండల పార్టీ కన్వీనర్, అడపా శ్రీనివాసరావు గురజాల టౌన్ కన్వీనర్,గండికోట వెంకటేశ్వర్లు పిడుగురాళ్ల మండల పార్టీ కన్వినర్, మద్దిరాల గంగాధర్ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, అక్కినపల్లి బాలయ్య రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు,బత్తుల రాంబాబు రాష్ట్ర బి.సి కార్యదర్శి, ముశ్యం శ్రీనివాసరావు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, మునగా వెంకట్ జనసేన పార్టీ గురజాల నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్, కామిశెట్టి రమేష్ పిడుగురాళ్ళ జనసేన పార్టీ మండల కన్వీనర్,అంబటి మల్లి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి,





మందపాటి దుర్గారావు దాచేపల్లి మండలం జనసేన పార్టీ మండల కన్వీనర్,బడిదెల శ్రీనివాసరావు జనసేన గురజాల, శ్రీనివాసరావు మాచవరం మండలం జనసేన అధ్యక్షులు, బొమ్మనబోయిన నాగరాజు యాదవ్ గురజాల నియోజకవర్గ బి.సి. సెల్ అధ్యక్షులు, మున్నా రాంబాబు యాదవ్ గారు పల్నాడు జిల్లా బి.సి. సెల్ అధ్యక్షులు,మడక చక్రధర్ రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్,వేముల కృష్ణ దాచేపల్లి సీనియర్ నాయకులు, గరికపాటి ప్రసాద్ పల్నాడు జిల్లా రజక సంఘ అధ్యక్షులు, వేముల ఆంజనేయులు పల్నాడు జిల్లా వడ్డెర బి.సి. సాధికార సమితి అధ్యక్షులు,బాహోటం సత్యనారాయణ పల్నాడు జిల్లా భట్రాజు కన్వీనర్, మంచి రామరాజు పల్నాడు జిల్లా బి.సి సెల్ సెక్రటరీ, తురక పిచ్చారావు గురజాల నియోజకవర్గ బి.సి. సెల్ ఉపాధ్యక్షులు,దమ్మాటి మల్లిఖార్జున పల్నాడు జిల్లా సోషల్ మీడియా కో. ఆర్డినేటర్, బిజిలి వెంకటరావు ఎం.బి.సి రాష్ట్ర కమిటీ సభ్యులు, గరికపాటి పకీరయ్య దాచేపల్లి మండల బి.సి సెల్ అధ్యక్షుడు, నల్లబోతుల శ్రీను మాచవర మండల బి.సి సెల్ అధ్యక్షుడు, బాల గురవయ్య గురజాల మండల బి.సి సెల్ అధ్యక్షుడు, నల్లగొర్రల కొండలు గురజాల నియోజకవర్గ బిసి సెల్ ప్రధానకార్యదర్శి, మక్కెన శ్రీను గురజాల నియోజకవర్గ బిసి కార్యదర్శి, యారాసి వెంకట్రావు సీనియర్ నాయకులు, రాజశేఖర యాదవ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, దాచేపల్లి మండలం దాచేపల్లి టౌన్ కు చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీల బిసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.







